Registered No. HSE/49. [Price : Rs.3.00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 31] AMARAVATI, WEDNESDAY, 2nd DECEMBER, 2020.**

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 2nf December, 2020.

## L. A. BILL No. 31 of 2020.

**A BILL TO PROVIDE FOR THE CONSTITUTION OF EXCLUSIVE SPECIAL COURTS FOR THE SPEEDY TRIAL OF SPECIFIED OFFENCES AGAINST WOMEN AND CHILDREN AND FOR MATTERS CONNECTED THEREWITH OR INCIDENTAL THERETO.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy First Year of Republic of India as follows:

### CHAPTER I

### PRELIMINARY

Short title, extent and Commencement.

**1.** (1) This Act may be called the "Andhra Pradesh Disha (Special Courts for Specified Offences against Women and Children) Act, 2020".

(2) It extends to the whole of the State of Andhra Pradesh.

(3) It shall come into force on such date as the State Government may by notification, in the Andhra Pradesh Gazette, appoint.

Definitions.

**2.** In this Act, unless the context otherwise requires

Central Act 2 of 1974.

(a) *"Code"* means the Code of Criminal Procedure, 1973;

(b) *"Exclusive Special Court"* means an Exclusive Special Court established under Section 3 of this Act;

(c) *"Government"* means the State Government of Andhra Pradesh;

Central Act 45 of 1860.

Central Act 32 of 2012.

(d) *"Specified Offence"* means an offence against women and children under Section 326A, 326B, 354, 354A, 354B, 354C, 354D, 376, 376A, 376AB, 376B, 376C, 376D, 376DA, 376DB, 376E and 509 of the Indian Penal Code and the offences prescribed under the Protection of Children from Sexual Offences Act, 2012 and any other offences against Women & Children triable by the Court of Session.

(e) *"State"* means the State of Andhra Pradesh; and

(f) words and expressions used herein and not defined but defined in the Code or the Protection of Children against Sexual Offences Act shall have the meaning respectively assigned to them in the Code or the Protection of Children from Sexual Offences Act, 2012.

## CHAPTER II

## ESTABLISHMENT OF EXCLUSIVE SPECIAL COURTS

Establishment of Exclusive Special Courts.

**3.** (1) The Government shall, for the purpose of speedy trial of "specified offence" as defined in Section 2(d) of this Act, by notification, establish in each district, one or more Exclusive Special Courts.

(2) An Exclusive Special Court shall be presided over by a Judge to be nominated by the Government with the concurrence of the High Court.

(3) No person shall be qualified for nomination as a Judge of Exclusive Special Court unless he is a member of Andhra Pradesh State Higher Judicial Service and is or has been a Sessions Judge/Additional Sessions Judge in the State.

**4.** Notwithstanding anything contained in the Code of Criminal Procedure, 1973, Exclusive Special Courts may take cognizance of "specified offence" as listed in Section 2(d) of this Act.

Cognizance of cases by Exclusive Special Courts.

**5.** (1) An Exclusive Special Court shall have jurisdiction to exclusively conduct trial for "specified offence" as defined in Section 2(d) of this Act.

Jurisdiction of Exclusive Special Court

(2) Exclusive Special Court should deal with only such offences as are mentioned in sub-section (1) above.

(3) While trying an offence under Exclusive Special Court, an offence (other than the offence referred to in Sub-section (1) above, with which the accused may be charged under the Code of Criminal Procedure, 1973, shall also be tried at the Exclusive Special Court under the same trial.

**6.** The provisions of the Code of Criminal Procedure, 1973 as amended from time to time shall apply to the proceedings before an Exclusive Special Court and for the purposes of the said provisions, Exclusive Special Court shall be deemed to be a Court of Sessions and the person conducting a prosecution before Exclusive Special Court, shall be deemed to be a Public Prosecutor.

Procedure of Exclusive Special Courts.

**7.** (1) The State Government shall, by notification in the Official Gazette, appoint a Special Public Prosecutor for the purpose of conducting cases under the Exclusive Special Court set up under Section 3 of this Act.

Provision relating to Special Public Prosecutor

(2) A person shall be eligible to be appointed as Special Public Prosecutor under sub-section (1) above, only if he had been in practice for not less than seven (7) years as an advocate.

(3) Every person appointed as Special Public Prosecutor under this section shall be deemed to be a Public Prosecutor within the meaning of Clause (u) of Section 2 of the Code of Criminal Procedure and provision of that code shall have effect accordingly.

## CHAPTER III

## WOMEN AND CHILDREN OFFENDERS REGISTRY

Establishment of Women and Children Offenders Registry.

**8.** The State Government may establish, operate and maintain a register, in electronic form, to be called the "Women and Children Offenders Registry', in which the full details of the persons involved in "specified offence" as defined in Section 2(d) of this Act shall be maintained and made available to law enforcement agencies.

## CHAPTER IV

## CONSTITUTION OF SPECIAL POLICE TEAMS

Constitution of Special Police Teams.

**9.** Notwithstanding anything contained in the Code of Criminal Procedure, 1973, the Government may constitute a 'Special Police Team' at District Level to be called the District Special Police Team headed by a Deputy Superintendent of Police for the investigation of "specified offence" as defined under Section 2(d) of this Act on a case to case basis:

Provided that, the head of the Special Police Team shall be deemed to be an officer in charge of a police station discharging the functions of such an officer within the limits of his/her station in which such "specified offence" took place.

## CHAPTER V

## MISCELLANEOUS

Over riding effect of any other Laws.

**10.** The provisions of this Act shall be in addition to and not in derogation to the provisions of any other law for the time being in force and, in case of any inconsistency, the provisions of this Act shall have overriding effect on the provisions of any such law to the extent of the inconsistency.

Protection of action taken in good faith.

**11.** No suit, prosecution or other legal proceedings shall lie against any person for anything in good faith done or intended to be done in pursuance of this Act.

**12.** (1) The Government may, by notification make rules, for carrying out all or any of the purposes of this Act.

Power to make rules.

(2) Every rule made under tins *Act* shall, immediately after his made, be laid before the (legislature of the State, if it is in session and if it is not in session, in the session immediately following for a total period of fourteen days which may be comprised in one session or in two successive sessions and if, before the expiration of the session in which it is so laid or the session immediately following, the Legislature agrees in making any modification in the rule or in the annulment of the rule, the rule shall, from the date- on which the modification or annulment is notified, have effect only in such modified form or shall stand annulled, as the case may be so, however, that any such modification or annulment shall be without prejudice to the validity of anything previously done under that rule.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Government of Andhra Pradesh constituted .Special courts for trial of offences against women under section 376 and 354 of the Indian Penal Code, 1860.

The special courts are trying not only offences specified in the notification but also other cases, which burden those special courts and cause delay in disposal of offences under section 376 of the Indian Penal Code, 1860.

Therefore, it is felt necessary to constitute Exclusive Special Courts for speedy trial of specified offences against women and children under Sections 326A, 326B, 354, 354A, 354B, 354C. 354D, 376, 376A 376 AB, 376B 376C, 376D. 376 DA, 376DB. 376E and 509 of the Indian Penal Code and any other offences prescribed under the Protection of Children from Sexual Offences Act, 2012 for faster and quick disposal of cases.

The Andhra Pradesh Disha Bill - Andhra Pradesh Special Courts for Specified Offences against Women and Children Bill, 2019 (L.A. Bill No. 46 of 2019) as passed by the Andhra Pradesh Legislative Assembly on 13.12.2019 and also passed by the Andhra Pradesh. Legislative Council on 16.12.2019 was reserved by the H.E. Governor on 02.01.2020 for consideration and assent of the President under Article 254 (2) of the Constitution of India.

Further, Ministry of Home Affairs, Government of India have returned the Bill, as the Government of Andhra Pradesh intends to withdraw the above said Bill (L.A. Bill No. 46 of 2019) with an intention to introduce a fresh bill on the suggestions made by the Government of India.

Accordingly, Government have decided to introduce the present Bill to constitute Exclusive Special Courts for speedy trial of specified offences against women and children by way of new legislation in compliance of the suggestions of the Government of India.

The Bill seeks to give effect to the above objectives and decisions.

**MEKATHOTI SUCHARITHA,**
MINISTER FOR HOME AND
DISASTER MANAGEMENT.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 1 (3), 3, 7 and 12 of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such, the notification issued, which is intended to cover matters mostly procedural in nature is to be laid on the table of both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**MEKATHOTI SUCHARITHA,**
MINISTER FOR HOME AND
DISASTER MANAGEMENT.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Disha (Special Courts for Specified Offences against Women and Children) Bill, 2020 after it is passed by the State Legislature, may be reserved by the Governor for consideration and assent of the President under Article 254(2) of the Constitution of India.

**MEKATHOTI SUCHARITHA ,**
MINISTER FOR HOME AND
DISASTER MANAGEMENT.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో

2020, డిసెంబర్ 2వ తేదీన ప్రవేశపెట్టబడినది.

2020లోని 31వ శాసనసభ బిల్లు

**మహిళలు మరియు బాలలపై నిర్దేశిత అపరాధములను త్వరితగతిన విచారణ జరిపేందుకు విశిష్ట ప్రత్యేక న్యాయస్థానముల ఏర్పాటు మరియు అందుకు సంబంధించిన లేదా ఆనుషంగిక విషయములను నిబంధించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై ఒకటవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

### అధ్యాయము- I

### ప్రారంభిక

1. (1) ఈ చట్టమును "ఆంధ్రప్రదేశ్ దిశ (మహిళలు మరియు బాలలపై నిర్దేశిత అపరాధముల కొరకు ప్రత్యేక న్యాయస్థానములు) చట్టము, 2020" అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికి విస్తరించును.

(3) ఇది, రాష్ట్ర ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

2. ఈ చట్టములో సందర్భము ఇతర విధముగా కోరబడిననే తప్ప:- నిర్వచనములు.

(ఏ) "స్మృతి" అనగా క్రిమినలు ప్రక్రియాస్మృతి, 1973 అని అర్థము; 1974లోని 2వ కేంద్ర చట్టము.

(బి) "విశిష్ట ప్రత్యేక న్యాయస్థానము" అనగా ఈ చట్టము యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన విశిష్ట ప్రత్యేక న్యాయస్థానము అని అర్థము;

(సి) "ప్రభుత్వము" అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము అని అర్థము;

(డి) "నిర్దేశిత అపరాధము" అనగా భారత శిక్షాస్మృతి క్రింది పరిచ్ఛేదములు 326ఎ, 326బి, 354, 354ఎ, 354బి, 354సి, 354డి, 376, 376ఎ, 376ఎబి, 376బి, 376సి, 376డి, 376డిఎ, 376డిబి, 376ఇ మరియు 509 మరియు లైంగిక అపరాధముల నుండి బాలల రక్షణ చట్టము, 2012 మరియు సెషన్సు కోర్టుచే మహిళలు మరియు బాలలపై విచారించదగు ఏవేని ఇతర అపరాధములు అని అర్థము; 1860లోని 45వ కేంద్ర చట్టము. 2012లోని 32వ కేంద్ర చట్టము.

(ఇ) "రాష్ట్రము" అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము అని అర్థము; మరియు

(ఎఫ్)ఇందు ఉపయోగించబడి మరియు నిర్వచించబడని పదములు మరియు పదబంధములకు స్మృతి లేదా బాలలపై లైంగిక అపరాధముల రక్షణ చట్టములో నిర్వచించబడి, స్మృతి లేదా లైంగిక అపరాధముల నుండి బాలల రక్షణ చట్టము, 2012లో వాటికి వరుసగా ఇవ్వబడిన అర్థములనే కలిగివుండవలెను.

## అధ్యాయము - II

## విశిష్ట ప్రత్యేక న్యాయస్థానముల స్థాపన

విశిష్ట ప్రత్యేక న్యాయస్థానముల స్థాపన.

3. (1) ప్రభుత్వము అధిసూచన ద్వారా "నిర్దేశిత అపరాధము" త్వరితగతిన విచారణను జరిపేందుకు, ఈ చట్టపు 2(డి) పరిచ్ఛేదములో నిర్వచించబడినట్లుగా, ప్రతి జిల్లాలో ఒకటి లేదా అంతకంటె ఎక్కువ విశిష్ట ప్రత్యేక న్యాయస్థానములను స్థాపించవలెను.

(2) ఉన్నత న్యాయస్థానము యొక్క అంగీకారముతో ప్రభుత్వముచే నామనిర్దేశము చేయబడు ఒక న్యాయమూర్తి విశిష్ట ప్రత్యేక న్యాయస్థానమునకు అధ్యక్షత వహించవలెను.

(3) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత జుడిషియల్ సర్వీసులోని సభ్యుడు లేదా రాష్ట్రములోని సెషన్సు న్యాయమూర్తి/అదనపు సెషన్సు న్యాయమూర్తిగా ఉన్న లేదా ఉండి ఉన్ననే తప్ప విశిష్ట ప్రత్యేక న్యాయస్థానము యొక్క న్యాయమూర్తిగా నామనిర్దేశము చేయబడుటకు ఏ వ్యక్తియు అర్హులుకారు.

విశిష్ట ప్రత్యేక న్యాయస్థానములచే విచారణయోగ్యమైన కేసులు.

4. క్రిమినలు ప్రక్రియాస్మృతి, 1973లో ఏమి ఉన్నప్పటికినీ, ఈ చట్టపు 2(డి) పరిచ్ఛేదములోని జాబితాలో చేర్చబడిన "నిర్దేశిత అపరాధము"ను విశిష్ట ప్రత్యేక న్యాయస్థానములు విచారణయోగ్యమైనదిగా తీసుకొనవచ్చును.

విశిష్ట ప్రత్యేక న్యాయస్థానము యొక్క అధికారిత పరిధి.

5. (1) విశిష్ట ప్రత్యేక న్యాయస్థానము, ఈ చట్టపు 2(డి) పరిచ్ఛేదములో నిర్వచించబడినట్లుగా కేవలము "నిర్దేశిత అపరాధము"ను విచారణ జరుపుటకు అధికారిత పరిధిని కలిగి ఉండవలెను.

(2) పై ఉప-పరిచ్ఛేదము (1)లో పేర్కొనబడినట్టి అపరాధములతో మాత్రమే విశిష్ట ప్రత్యేక న్యాయస్థానము వ్యవహరించవలసి ఉంటుంది.

(3) విశిష్ట ప్రత్యేక న్యాయస్థానము క్రింద ఒక అపరాధమును విచారణ చేయునపుడు (పై ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశము చేయబడిన అపరాధముకాని దానిని) క్రిమినలు ప్రక్రియాస్మృతి, 1973 క్రింది అపరాధమునకు నిందితుడు నేరము మోపబడునపుడు అదే విచారణ క్రింద విశిష్ట ప్రత్యేక న్యాయస్థానము కూడా విచారణ జరుపవలెను.

విశిష్ట ప్రత్యేక న్యాయస్థానముల ప్రక్రియ.

6. ఆయా సమయములందు సవరించబడినట్లుగ ఉండునట్టి క్రిమినలు ప్రక్రియాస్మృతి, 1973 యొక్క నిబంధనలు, సదరు నిబంధనల ప్రయోజనముల నిమిత్తము విశిష్ట ప్రత్యేక న్యాయస్థానము సమక్షమునగల ప్రొసీడింగులకు కూడా వర్తించవలెను. విశిష్ట ప్రత్యేక న్యాయస్థానము సెషన్సు న్యాయస్థానముగా భావించబడవలెను మరియు అందు అభియోగము నడుపు వ్యక్తి పబ్లికు ప్రాసిక్యూటరుగా భావించబడవలెను.

ప్రత్యేక పబ్లికు ప్రాసిక్యూటరుకు సంబంధించిన నిబంధన.

7. (1) ఈ చట్టపు 3వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన విశిష్ట ప్రత్యేక న్యాయస్థానము క్రింద కేసులు నడుపు నిమిత్తము, రాష్ట్ర ప్రభుత్వము, అధికారిక గెజెటులో అధిసూచన ద్వారా ఒక ప్రత్యేక పబ్లికు ప్రాసిక్యూటరును నియమించవలెను.

(2) పై ఉప-పరిచ్ఛేదము (1) క్రింద, ప్రత్యేక పబ్లికు ప్రాసిక్యూటరుగా నియమించబడుటకు, న్యాయవాదిగా ఏడు (7) సంవత్సరములకు తక్కువకాకుండా న్యాయవాద వృత్తిని నిర్వహిస్తున్న వ్యక్తి, అతను మాత్రమే ప్రత్యేక పబ్లికు ప్రాసిక్యూటరుగా నియమించబడుటకు అర్హుడు అవుతాడు.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటరుగా నియమించబడిన ప్రతి వ్యక్తి, క్రిమినలు ప్రక్రియాస్మృతి యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (యు) యొక్క అర్థము లోపల పబ్లిక్ ప్రాసిక్యూటరుగా భావించబడవలెను మరియు ఆ స్మృతి యొక్క నిబంధన తదనుసారముగా ప్రభావము కలిగి ఉండవలెను.

## అధ్యాయము - III

## మహిళలు మరియు బాలల అపరాధుల రిజిస్టరు

8. 'మహిళలు మరియు బాలల అపరాధుల రిజిస్టరు' అని పిలువబడే ఒక రిజిస్టరును ప్రభుత్వము ఎలక్ట్రానిక్ ప్రరూపంలో ఏర్పాటుచేసి, కార్యవర్తనముగావించి నిర్వహించవలెను. ఈ చట్టపు 2(డి) పరిచ్ఛేదములో నిర్వచించబడిన "నిర్దేశిత అపరాధము"లో నిమగ్నమైన వ్యక్తుల పూర్తి వివరములను అందు శాసనమును అమలుచేయు ఏజెన్సీలకు అందుబాటులో ఉంచబడి నిర్వహించబడవలెను.

మహిళలు మరియు బాలల అపరాధుల రిజిస్టరును ఏర్పాటు చేయుట.

## అధ్యాయము - IV

## ప్రత్యేక పోలీసు బృందాల ఏర్పాటు

9. క్రిమినలు ప్రక్రియాస్మృతి, 1973లో ఏమి ఉన్నప్పటికిని, ఈ చట్టపు 2(డి) పరిచ్ఛేదము క్రింద నిర్వచించబడిన విధముగా "నిర్దేశిత అపరాధము" యొక్క దర్యాప్తు కొరకు, జిల్లా స్థాయిలో, జిల్లా ప్రత్యేక పోలీసు బృందము అని పిలువబడు ఒక 'ప్రత్యేక పోలీసు బృందాన్ని' ప్రభుత్వము ఏర్పాటు చేయవచ్చును. దానికి పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు ఆధిపత్యం వహించవలెను:

ప్రత్యేక పోలీసు బృందాల ఏర్పాటు.

అయితే, ప్రత్యేక పోలీసు బృందానికి ఆధిపత్యము వహించే వ్యక్తి, ఒక పోలీసు స్టేషన్‌కు ఇన్‌ఛార్జ్‌గా ఉండే అధికారి అయివుండి, అట్టి "నిర్దేశిత అపరాధము" జరిగిన ప్రదేశపు అతని/ఆమె యొక్క హద్దుల లోపల పోలీసు అధికారిగా కృత్యములను నిర్వర్తించవలసి ఉండును.

## అధ్యాయము - V

## వివిధ విషయములు

10. ఈ చట్టపు నిబంధనలు, ప్రస్తుతము అమలునందున్న ఏదేని ఇతర శాసనము యొక్క నిబంధనలను న్యూనతపరచునవిగా లేకుండా వాటికి అదనముగా ఉండి ఈ చట్టపు ఏవేని నిబంధనల విషయములో ఏదేని అసంగతమునకు సంబంధించి, అట్టి అసంగతము మేరకు ఏదేని అట్టి శాసనము యొక్క నిబంధనలపై అధిగమించు ప్రభావము కలిగివుండవలెను.

ఏవేని ఇతర శాసనములను అధిగమించు ప్రభావము.

11. ఈ చట్టమును పురస్కరించుకొని చేయబడిన లేదా చేయుటకు ఉద్దేశించిన దేనికైనను ఏ వ్యక్తిపైగాని ఎట్టి దావా, అభియోగము లేదా ఇతర శాసనిక చర్యలు ఉండరాదు.

సద్భావముతో తీసుకొనిన చర్యకు రక్షణ.

నియమములు చేయుటకు అధికారము.

12. (1) ప్రభుత్వము అధిసూచన ద్వారా, ఈ చట్టపు ప్రయోజనములు అన్నీ లేదా ఏవేని కొన్నింటిని నెరవేర్చు నిమిత్తము నియమములను చేయవచ్చును.

(2) ఈ చట్టము క్రింద చేసిన ప్రతి నియమమును దానిని చేసిన వెంటనే అప్పుడు రాష్ట్ర శాసనమండలి సమావేశమునందున్నచో ఆ సమావేశములోను, అది సమావేశములో లేనిచో వెనువెంటనే వచ్చు సమావేశములోను, దాని సమక్షమున మొత్తము పదునాలుగు దినముల కాలావధిపాటు ఉంచవలెను. ఆ కాలావధి ఒకే సమావేశములో గాని వరుసగావచ్చు రెండు సమావేశములలోగాని చేరియుండవచ్చును. అట్లు దానిని ఉంచిన సమావేశమునగాని దాని తరువాతి సమావేశము ముగియు లోపల శాసనమండలి ఆ నియమములో ఏదేని మార్పుచేయుటకు లేక ఆ నియమమును రద్దు చేయుటకు అంగీకరించినచో, ఆ మార్పు లేక రద్దు అధిసూచించబడిన తేదీ నుండి, ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపంలో మాత్రమే అమలు కలిగియుండును లేక సందర్భానుసారముగా రద్దగును. అయినప్పటికినీ, ఏదేని అట్టి మార్పుగాని లేక రద్దుగాని ఆ నియమము క్రింద అంతకు పూర్వము చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, భారత శిక్షాస్మృతి, 1860లోని 376 మరియు 354 పరిచ్ఛేదముల క్రింద మహిళలపై జరిగే నేరాలను విచారించడానికి గాను ప్రత్యేక న్యాయస్థానాలను ఏర్పాటు చేసింది.

ప్రత్యేక న్యాయస్థానాలు అధిసూచనలో నిర్దిష్టపరచిన నేరాలను మాత్రమే కాకుండా ఇతర కేసులను కూడా విచారిస్తున్నాయి. అవి ప్రత్యేక న్యాయస్థానములకు భారత శిక్షాస్మృతి, 1860లోని 376 పరిచ్ఛేదము క్రింద నేరాలను పరిష్కరించుటలో జాప్యాన్ని కలుగజేస్తున్నాయి.

అందుచేత, భారత శిక్షాస్మృతిలోని 326ఎ, 326బి, 354, 354ఎ, 354బి, 354సి, 354డి, 376, 376ఎ, 376ఎబి, 376బి, 376సి, 376డి, 376డిఎ, 376డిబి, 376ఇ మరియు 509 పరిచ్ఛేదముల ప్రకారము మహిళలు మరియు బాలలపై జరిగే నిర్దిష్ట లైంగిక అపరాధములను త్వరగా విచారించుటకు మరియు లైంగిక అపరాధముల నుండి బాలల రక్షణ చట్టము, 2012 క్రింద విహితపరచబడిన మరియు ఏవేని ఇతర నేరాలను అత్యంత వేగంగా మరియు తక్షణమే కేసులను పరిష్కరించడం కోసం ప్రత్యేకించి విశిష్ట న్యాయస్థానాలను ఏర్పాటు చేయవలసిన అవసరమున్నదని భావించడమైనది.

ఆంధ్రప్రదేశ్ దిశబిల్లు - మహిళలు మరియు బాలలపై నిర్దిష్ట అపరాధములను. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక న్యాయస్థానముల బిల్లు, 2019 (2019లో 46వ శాసనసభ బిల్లు)ను 13-12-2019వ తేదీన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించింది మరియు 16-12-2019వ తేదీన ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు కూడా ఆమోదించిన దానిని పర్యాలోచన మరియు ఆమోదం నిమిత్తము భారత సంవిధానములోని 254(2) అనుచ్ఛేదము క్రింద మాన్యశ్రీ గవర్నర్ 02-01-2020వ తేదీన రాష్ట్రపతికి పంపడం జరిగింది.

అంతేకాక, కేంద్ర ప్రభుత్వం చేసిన సూచనలపై తాజాగా బిల్లును ప్రవేశపెట్టే ఉద్దేశ్యంతో, పైన తెలిపిన సదరు బిల్లు (2019లో 46వ శాసనసభ బిల్లు)ను ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావిస్తున్నందున, కేంద్ర ప్రభుత్వం దేశీయ వ్యవహారాల మంత్రిత్వశాఖ బిల్లును తిప్పిపంపింది.

తదనుసారంగా, మహిళలు మరియు బాలలపై నిర్దిష్ట అపరాధములను వేగంగా విచారణ జరుపుట కొరకు నూతన శాసనము ద్వారా, విశిష్ట ప్రత్యేక న్యాయస్థానాలను ఏర్పాటు చేయడానికి ప్రస్తుత బిల్లును ప్రవేశపెట్టాలని ప్రభుత్వము నిర్ణయించడమైనది.

ఈ బిల్లు పై లక్ష్యాలను అమలుచేయుటకు ఉద్దేశిస్తున్నది.

**మేకతోటి సుచరిత**

హోమ్ మరియు విపత్తు నిర్వహణ శాఖమంత్రి

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 1(3), 3, 7 మరియు 12 వాటిలో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నవి.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినది.

మేకతోటి సుచరిత
హోమ్ మరియు విపత్తు నిర్వహణ శాఖమంత్రి

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ దిశ (మహిళలు మరియు బాలలపై నిర్దేశిత అపరాధముల కొరకు ప్రత్యేక న్యాయస్థానములు) బిల్లు, 2020ని రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, గవర్నరు భారత సంవిధానములోని 254(2)వ అనుచ్ఛేదము క్రింద రాష్ట్రపతి పర్యాలోచన మరియు అనుమతి కొరకు ప్రత్యేకించవలెను.

**మేకతోటి సుచరిత**
హోమ్ మరియు విపత్తు నిర్వహణ శాఖమంత్రి

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.